
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 138 | శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# సీఎం చంద్రబాబు సమీక్షకు అధికారుల డుమ్మా

- వివరణ తీసుకోవాలంటూ సీఎస్‌కు సీఎం ఆదేశం
- దస్త్రాల పరిష్కారంలో జాప్యం వద్దు... వేగం పెంచాలి
- మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు వెంటనే పరిష్కరించాలి
- స్వర్ణ గ్రామ, వార్డు సిబ్బంది జాబ్‌ఛార్ట్ సిద్ధం చేయండి
- 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు




**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 11):**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజులుగా జరుగుతున్న కలెక్టర్ల సమావేశానికి పలువురు అధికారులు డుమ్మా కొట్టారు. దీంతో సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ అధికారుల నుంచి వివరణ తీసుకోవాలని సీఎస్ విజయానంద్‌ను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వంలో పాలన వేగంగా సాగాలంటే దస్త్రాల పరిష్కరించడంలో జాప్యం ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లు దస్త్రాలను త్వరితగతిన క్లియర్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫైళ్లను సకాలంలో క్లియర్ చేయకుండా జాప్యం చేస్తున్న అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులు లేదా అంతకంటే తక్కువ సమయంలో ఫైళ్లను క్లియర్ చేసిన అధికారులను ప్రశంసించిన సీఎం.. గంటల్లోనే ఫైళ్లను క్లియర్ చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. నాలుగు రోజుల సమయం తీసుకుంటున్న మంత్రులు ఫైళ్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేయాలని సూచించారు. కలెక్టర్ల సదస్సుకు కొందరు అధికారులు హాజరుకాకపోవడంపై సీఎం తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. అధికారుల గైర్హాజరుపై వివరణ తీసుకోవాలని సీఎస్ సాయి ప్రసాద్‌ను ఆదేశించారు. ఐఏఎస్ అధికారుల 360 డిగ్రీల నివేదికను కూడా అందరి అభిప్రాయాలు తీసుకుని తయారు చేస్తామని తెలిపారు. కార్యదర్శులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ వచ్చినప్పుడే పనితీరును సవరించుకోగలమని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఇక ఆన్‌లైన్ ద్వారానే ఫైళ్లను నిర్వహించాలని, ఇందుకు నెల రోజుల గడువు ఇస్తున్నామని తెలిపారు. మాన్యువల్ ఫైళ్లు నడిపితే ఇకపై తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. మాన్యువల్ ఫైళ్ల నిర్వహణపై నెల రోజుల్లో నివేదిక - మిగతా 2లో

# స్టార్టప్‌లకు కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం

-- విశాఖపట్నంలో ఎంఎస్ఎంఈల బిజినెస్ ఎక్స్ పోను ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్



**(అంకుశం, విశాఖపట్నం, సెప్టెంబర్ 11):**

విశాఖపట్నంలోని గాదిరాజు ప్యాలెస్‌లో ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ నిర్వహిస్తోన్న 'ఎంఎస్ఎంఈ బిజినెస్ ఎక్స్‌పో--2026' ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ప్రతినిధులతో కలిసి సెప్టెంబర్ 11 నుండి 13 వరకు జరిగే ఎక్స్‌పోను ఆయన ప్రారంభించారు.

- మిగతా 2లో

# ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు.. దక్షిణ కోస్తాలో తేలికపాటి వర్షం

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 11):**



వాయువ్య-- పశ్చిమమధ్య బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిశా--ఉత్తరాంధ్ర తీర ప్రాంతాలపై అల్పపీడనం కొనసాగుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది రాగల 24 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో శనివారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, దక్షిణకోస్తాలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర తీరంలో గంటకు 50--60 కి.మీ., దక్షిణ కోస్తా తీరం వెంబడి 40--50 కిమీ వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు. ప్రజలు చెట్ల క్రింద, హోర్డింగ్స్ వద్ద నిలబడరాదన్నారు. అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. శనివారం శ్రీకాకుళం జిల్లాలో మోస్తరు నుంచి భారీవర్షాలు, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల నాటికి శ్రీకాకుళం జిల్లా ఎంఎస్ పల్లిలో 39.7మిమీ, అనకాపల్లి జిల్లా పరవాడలో 17.7మిమీ, కాకినాడ జిల్లా శంఖవరంలో 16.5మిమీ, అల్లూరి జిల్లా రామరాజపాలెంలో 15.5మిమీ, శ్రీకాకుళం ఇచ్ఛాపురం, కాకినాడ జిల్లా వేలంకలో 15మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు.

# నేతన్నలకు ఊరట

- నూతన నేతన్న భరోసా పెన్షన్ దరఖాస్తుల్లో కీలక నిబంధన మినహాయింపు
- 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ పెన్షన్లు ఇస్తాం
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 11)**

నూతన నేతన్న భరోసా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న చేనేతలకు ఊరటనిచ్చేలా కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నేతన్న భరోసా పథకం కింద పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే చేనేతలు బ్యాంకు స్టేట్ మెంట్ అందజేయాల్సిన అవసరం లేదని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. మాస్టర్ వీవర్ నుంచి వేతనాలు తీసుకున్న వివరాలు అందజేస్తే సరిపోతుందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని రకాల పెన్షన్లు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల ఏడో తేదీ నుంచి వద్ధ్యాప్యం, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగులు, చేనేత సహా అన్ని రకాల పెన్షన్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో నేతన్న భరోసా పెన్షన్ కు దరఖాస్తు చేస్తుకుంటున్న నేతన్నలకు బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధన తీవ్ర ప్రతిబంధకంగా మారింది. మాస్టర్ వీవర్ దగ్గర పనిచేసే చేనేతలకు వ్యక్తిగతంగానే వేతనాలు చెల్లిస్తూ వస్తుంటారు. అటువంటి సమయంలో బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధన పెట్టడంతో చేనేతలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఇదే విషయమై పలువురు నేతన్నలు, చేనేత సంఘాల ప్రతినిధులు మంత్రి సవిత దష్టికి సమస్యను తీసుకొచ్చారు. తక్షణమే ఆమె స్పందించి, సీఎం చంద్రబాబునాయుడు దష్టికి చేనేతల సమస్యను తీసుకెళ్లారు. బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్ నిబంధనను సడలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించడంతో, అర్హులైన చేనేతలందరికీ నేతన్న భరోసా పెన్షన్లు అందజేసే అవకాశం కలిగిందని మంత్రి సవిత తెలిపారు. నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంకు ఖాతా స్టేట్ మెంట్ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. 50 ఏళ్లు నిండిన నేతన్నలందరికీ నేతన్న భరోసా పెన్షన్లు అందజేస్తామని, అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ఆయా జిల్లాల చేనేత, జౌళి శాఖాధికారులు బ్యాంకు ఖాతాల స్టేట్ మెంట్లు లేకున్నా దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది నేతన్నలకు ఉపశమనం కలగనుందని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలకు ఆర్థిక మేలు చేకూర్చడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 85 వేల మందికిపైగా నేతన్నలకు నేతన్న భరోసా పెన్షన్ పథకం కింద రూ.4 వేలు చొప్పున అందజేస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్, నేతన్నల సేవలో పథకం కింద ఏడాదికి రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి సవిత గుర్తు చేశారు.

# శతాబ్దం కాలం నాటి భూ సమస్యలకూ పరిష్కారం

-- రూ.5 వేల కోట్ల విలువైన 31 వేల ఎకరాలకు విముక్తి

-- జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 11):** రాష్ట్రంలోని భూముల వివాదాలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల చాలా భూములు వివాదాల్లోకి వెళ్లాయని... ఈ వివాదాలను పరిష్కరించడంతోపాటు... శతాబ్ద కాలం నుంచి వివాదంలో ఉన్న భూ సమస్యలను సైతం పరిష్కరిస్తున్నామని చెప్పారు. దీంట్లో భాగంగా ఇప్పటి వరకు 232 సుదీర్ఘ కాలం పెండింగులో ఉన్న భూ వివాదాలను క్లియర్ చేశామని.. వీటి విలువ సుమారు రూ. 5 వేల కోట్లు ఉంటాయని.. మొత్తంగా సుదీర్ఘంగా వివాదంలో ఉన్న 31 వేల ఎకరాలకు విముక్తి కల్పించామని సీఎం చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జరిగిన 8వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజున రెవెన్యూ, విద్య, వైద్యం, నైపుణ్యాభివద్ధి, పురపాలక, విద్యుత్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'వివిధ జిల్లాల్లో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోండి. అంబాజీపేటలో గ్రౌండ్ రెంట్ భూముల అంశం 120 ఏళ్ల కాలం నాటి సమస్య. అలాంటి సమస్యను పరిష్కరించగలిగాం. ప్రజల్లో నమ్మకం, విశ్వాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలి. ఈ వ్యవహారాల్లో ఎక్కడా అవినీతి లేకుండా భూ సమస్యల్ని పరిష్కరించాలి. మంత్రులు, అధికారులు కూడా ఈ సమస్యల్ని పరిష్కరించిన విషయంపై




ప్రజలకు అవగాహన కల్పించాలి. రీసర్వే ప్రక్రియ పూర్తైన భూములకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రత కల్పించాలి. నవంబరు 1 తేదీ నుంచి రియల్ టైమ్ లో ఇంటిగ్రేషన్ చేయండి. రెవెన్యూ సమస్యల పరిష్కారం... ప్రభుత్వం తీసుకుంటున్న పాలసీల గురించి ప్రజలకు వివరించాలి.'అని చెప్పారు. జాతీయ స్థాయిలో 5 అవార్డులు ఈ ఏడాది ఏపీలోని నగరాలు దక్కించుకున్నాయి. గుంటూరు, ఏలూరు, విజయనగరం, విజయవాడ, నెల్లూరు, శ్రీకాకుళం, చిత్తూరు నగరాల్లో అత్యుత్తమ పని తీరు ఉంది. ప్రతీ నెలా ఒక రోజు సంజీవని కార్యక్రమం ద్వారా వైద్యారోగ్య పరిరక్షణపై క్షేత్రస్థాయికి వెళ్తున్నాను. ప్రజల ఆరోగ్యం అన్నది అత్యంత ముఖ్యమైన అంశం. టెక్నాలజీ ఇంటిగ్రేట్ చేసి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్లు సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. సూర్యఘర్ పథకం ద్వారా ఎంత ఎక్కువ ఇన్ స్టలేషన్లు జరిగితే.. విద్యుత్ ఉత్పత్తిపై అంత ఒత్తిడి తగ్గుతుంది. కేంద్రం అందిస్తున్న ఈ పథకం ద్వారా సబ్సిడీలు ఇస్తున్నారు. ఈ సబ్సిడీలను ప్రజలకు అందేలా చేయాలి. పీఎం కుసుమ్ కింద కూడా వ్యవసాయ కనెక్షన్లకు సౌరవిద్యుత్ ఏర్పాటు చేయండి. పాఠశాల భవనాలపై సౌర విద్యుత్ ప్యానెళ్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలి. 28 జిల్లాల్లో 2932 భవనాలపై 47 మెగావాట్ల సోలార్ రూఫ్ టాప్ ప్యానళ్లు ఏర్పాటు చేయండి. జిల్లాల కలెక్టర్లు ఇంటింటికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సహకరించాలి. విద్యుత్ డిమాండ్ ను తీర్చేలా పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సహా వివిధ ప్రత్యామ్నాయాలకు వెళున్నాం. ప్రతీ ఇంటిపైనా విద్యుత్ ఉత్పత్తి జరిగితే సరఫరా, పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది. 2025--26 ఏడాదిలో సగటు విద్యుత్ కొనుగోలు ధర యూనిట్ కు రూ.4.97కి తగ్గించాం. ప్రతీ యూనిట్ కు రూ.0.23 పైసల మేర పొదుపు చేయగలుగుతున్నాం. గడచిన రెండేళ్లుగా విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి టారిఫ్ పెంచలేదు."అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

# హ్యాండ్లూమ్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలి

**చేనేత కార్మికులకు పెన్షన్ భరోసా.. సర్టిఫికెట్ల జారీలో జాప్యం వద్దు -- హరీష్ బాబు**

**సర్టిఫికెట్ల జారీలో వేగం పెంచాలని అధికారులను సూచించిన హరీష్ బాబు....**



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 11** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, సూచన మేరకు ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ధర్మవరం మార్కెట్ యార్డులోని హ్యాండ్లూమ్ కార్యాలయాన్ని సందర్శించారు. నూతనంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లో భాగంగా కొత్త చేనేత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే చేనేత కార్మికులకు అవసరమైన హ్యాండ్లూమ్ సర్టిఫికెట్ జారీ ప్రక్రియపై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... ప్రభుత్వం నూతనంగా చేనేత తదితర వృత్తి ఆధారిత పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణకు అవకాశం కల్పించిందని తెలిపారు. కొత్త చేనేత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే వారికి హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ శాఖకు సంబంధించిన సర్టిఫికెట్ అవసరమని, ఈ నేపథ్యంలో సర్టిఫికెట్ కోసం కార్యాలయానికి వచ్చే చేనేత కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ దరఖాస్తు మార్గదర్శకాలలో చేనేత పెన్షన్కు హ్యాండ్లూమ్ అండ్ టెక్ స్టైల్స్ శాఖ సర్టిఫికెట్ అవసరమైన పత్రంగా పేర్కొన్న విషయాన్ని ఆయన తెలిపారు. మగ్గం కలిగి, ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి పెన్షన్ అందేలా అధికారులు చొరవ తీసుకోవాలని హరీష్ బాబు సూచించారు. హ్యాండ్లూమ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను త్వరితగతిన పరిశీలించి, అవసరమైన వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి సర్టిఫికెట్లు అందించాలని కోరారు. దరఖాస్తుదారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా, ప్రక్రియను సులభతరం చేయాలని తెలిపారు. అలాగే హ్యాండ్లూమ్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ అక్నాలెడ్జ్మెంట్ తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. దీంతో దరఖాస్తు చేసుకున్న వ్యక్తి తన దరఖాస్తు స్వీకరించబడిందా లేదా, తదుపరి దశలో ఉందా అనే విషయంపై స్పష్టత పొందడంతో పాటు, అవసరమైన సందర్భంలో దరఖాస్తు స్థితిని తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అర్హత కలిగిన ఒక్క చేనేత కుటుంబం కూడా పెన్షన్ వంటి సంక్షేమ పథకాలకు దూరం కాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని హరీష్ బాబు తెలిపారు. చేనేత కార్మికులకు సర్టిఫికెట్ల జారీ నుంచి పెన్షన్ మంజూరు వరకు ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

## స్టార్టప్‌లకు కూటమి ప్రభుత్వం పూర్తి సహకారం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రదర్శన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ పరిశ్రమల ప్రొడక్ట్ స్టాళ్లను మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్వయంగా పరిశీలించారు. ఎంఎస్ఎంఈలు, ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటకం, స్టార్టప్ తదితర ఒక్కో స్టాల్ నిర్వాహకులతో ప్రత్యేకంగా మాట్లాడి, ఉత్పత్తులు, వ్యాపార వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్స్‌పోలో మొత్తం 187 స్టాళ్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతినిధులను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో వీ వీఉలు, స్టార్టప్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది.రాష్ట్రంలో పారిశ్రామిక వద్ధిని పెంచడం, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సష్టించడమే లక్ష్యంగా 'ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ, ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0 (2024--29)' విధానాన్ని అమలు చేస్తోంది.ఈ పాలసీ ద్వారా 2030 నాటికి 'ఒక కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త' అనే వినూత్నమైన దక్పథాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం ద్వారా ఐదేళ్లలో రూ. 50,000ల కోట్ల పెట్టుబడులను రాబట్టాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. 1.75 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున 175 మైక్రో పార్కులను ఏర్పాటు చేస్తోంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సరైన గైడెన్స్, కన్సల్టెన్సీ సేవలు అందిస్తూ, వారి వ్యాపారాభివద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీ వీఉలకు ప్రత్యేక వింగ్స్ ద్వారా పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. అభివద్ధి చెందుతున్న వైజాగ్ నగరంలో ఇలాంటి బిజినెస్ ఎక్స్‌పోలు ఏర్పాటు చేయడం ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మంచి మార్గదర్శకత్వం లభిస్తుంది. అంతేగాక ఒక ప్రైవేట్ సంస్థగా ఉన్న ఏపీ చాంబర్ షాప్ కామర్స్ ప్రభుత్వ ఆర్థికపర, విధానపరమైన ఆలోచనను తద్వారా సహకారం అందించేందుకు ఒక కామన్ ప్లాట్ఫారం ఈ బిజినెస్ ఎక్స్ పో ద్వారా తీసుకువచ్చింది. ఈ ఎక్స్ పోలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలు తమ వ్యాపారాలను విస్తరిస్తూ, తమ ఉత్పత్తులకు తమ కంపెనీని ప్రమోట్ చేసుకొని కొత్త కొత్త ఆలోచనలతో మరింత ముందుకు వెళ్లి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలి.' అని పేర్కొన్నారు.

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు సమీక్షకు అధికారుల డుమ్మా

-మొదటిపేజీ తరువాయి

ఇవ్వాలని ఆదేశిస్తూ.. ఈ అంశంపై మంత్రులు కూడా దష్టి పెట్టాలని సూచించారు. స్వర్ణవార్డు, గ్రామ కార్యాలయాలకు ఒక్కో ఈవీ సైకిల్ ఇవ్వాలి. స్వర్ణవార్డు, గ్రామ కార్యాలయాల్లో ఒక్కో ఉద్యోగికి ఒక్కో బాధ్యత మాత్రమే అప్పగించాలనే విధానం కష్టసాధ్యమైంది. కొంతమందిపై ఎక్కువ పని భారం ఉంటే.. మరికొందరికి చాలా తక్కువ పని ఉంటోంది. దీన్ని సరిచేసి రేషనలైజ్ చేయాలి. పనిభారం పెంచకుండా వివిధ బాధ్యతలను అప్పగించేలా చూడాలి. ప్రతి పంచాయతీ పరిధిలోని స్వర్ణ గ్రామ సిబ్బంది విధుల స్పష్టత కోసం జాబ్ ఛార్ట్ సిద్ధం చేయాలి" అని సీఎం ఆదేశించారు.

## 22ఏ అనేది పొరపాటు కాదు..
## కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దుర్మార్గం

తెలంగాణలో నిషేధిత భూముల జాబితా 22ఏ వివాదంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 22ఏ జాబితాలో భూములను చేర్చడం కేవలం సాంకేతిక పొరపాటు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశంతో చేసిన పెద్ద దుర్మార్గమని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో 22ఏ బాధితులతో బీఆర్ఎస్ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 'భూ భారతి' పేరుతో ప్రజల భూములకు 'భూ హారతి' పడుతోందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి భూములను కాజేయడమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 వేల ఎకరాల పాలిటెక్నిక్ కళాశాలల భూములపై కన్నేశారని హరీశ్ రావు ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారానికి ఫోన్ చేస్తే చాలని ప్రచారం చేసుకున్నారని, కానీ నేరుగా వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసినా బాధితులకు ఎలాంటి పరిష్కారం దొరకడం లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తున్న ప్రభుత్వం... బడా బాబులు నిర్మించిన అక్రమ నివాసాల జోలికి మాత్రం వెళ్లడం లేదని విమర్శించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. 2ఏ నిషేధిత జాబితా నుంచి ముఖ్యమంత్రి నివాసాన్ని తొలగించినప్పుడు, అదే జాబితాలో ఉన్న సామాన్య ప్రజల నివాసాలను, భూములను ఎందుకు తొలగించడం లేదని నిలదీశారు. తక్షణమే పేదల, సామాన్యుల ఆస్తులను 22ఏ జాబితా నుంచి తొలగించాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## తల్లిదండ్రుల వద్దకు పంపించాలని..
## కోర్టులో కన్నీళ్లు పెట్టుకున్న పాకిస్థాన్ హిందూ బాలికలు

పాకిస్థాన్‌లో మైనారిటీలపై దాడులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. తాజాగా సింధ్ ప్రావిన్స్‌లో 13, 14 ఏళ్ల వయసు గల ఇద్దరు హిందూ సోదరీమణులను అపహరించి, బలవంతంగా ఇస్లాం మతంలోకి మార్చి వివాహం చేసిన ఘటన తీవ్ర కలకలం సృష్టిస్తోంది. అపహరణకు గురైన ఈ మైనర్ బాలికలకు అహ్మద్ సోలంగి, మన్సూర్ సోలంగి అనే యువకులతో వివాహం జరిపించారు. ఈ కేసు కోర్టు విచారణకు వచ్చిన సందర్భంగా, సదరు బాలికలు న్యాయమూర్తి ఎదుట కన్నీరుమున్నీరయ్యారు. తమను వెంటనే తల్లిదండ్రుల వద్దకు పంపాలని వేడుకున్నారు. అయితే, న్యాయస్థానం వారిని తల్లిదండ్రులకు అప్పగించేందుకు నిరాకరించింది. వారిని ఒక సంరక్షణ కేంద్రానికి (ప్రొటెక్షన్ హోమ్) తరలించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. గడిచిన పది రోజుల వ్యవధిలోనే తాండో అల్లాహ్యార్ జిల్లా నుంచి ఆరుగురు మైనర్ బాలికలు అపహరణకు గురయ్యారని ఓ పాకిస్థానీ జర్నలిస్ట్ వీడియో ద్వారా వెల్లడించారు. పాకిస్థాన్‌లో ఇటువంటి అకృత్యాలు నిత్యకృత్యమయ్యాయని మైనారిటీ హక్కుల సంఘాలు సుదీర్ఘకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాలపై అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ 'ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్' తీవ్రంగా స్పందించింది. పాకిస్థాన్‌లో ప్రతి ఏటా వందలాది మంది హిందూ మహిళలు, బాలికలు కిడ్నాప్‌లకు, బలవంతపు మత మార్పిడులకు, వివాహాలకు గురవుతున్నారని పేర్కొంది. హిందూ మైనారిటీలపై కొనసాగుతున్న ఈ వివక్ష పట్ల ఆ సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

## నాణ్యమైన ఎరువులను రైతులకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

ఉరవకొండ డివిజన్ ఏడిఏ ఎస్. సత్యనారాయణ



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 11 :** రైతులకు నాణ్యమైన ఎరువులను అందించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ ద్వారా ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ – ఎరువుల నాణ్యత ప్రమాణాలపై ప్రత్యేక విశ్లేషణను చేపట్టిందని ఉరవకొండ డివిజన్ ఏడిఏ ఎస్ సత్యనారాయణ పేర్కొన్నారు.ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ ఉరవకొండ నందు ప్రారంభించిన ఈ కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ ఎరువులు,యూరియా మరియు పోటాష్ ఎరువుల నమూనాలు విశ్లేషణకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎరువుల నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నాణ్యమైన ఎరువులు రైతుకు చేరేలా అందించడమే ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ యొక్క ప్రథమ ఉద్దేశమన్నారు.రానున్న రోజుల్లో ట్రేడ్ విత్తన నమూనాలు మరియు ఆక్ట్ శాంపుల్స్ కూడా ఈ ల్యాబ్ నందు పరీక్షించడం జరుగుతుందని తెలియజేశారు.

## రైతులకు అంతరాయం లేని విద్యుత్తును సరఫరా చేయాలి

వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తులూరు అశోక్ కుమార్



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 11 :** రైతులకు వ్యవసాయానికి సంబంధించి అంతరాయం లేని విద్యుత్ ను సరఫరా చేయాలని వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తులూరు అశోక్ కుమార్ పేర్కొన్నారు.ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర పీఏసీ మెంబర్ వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఉరవకొండ మండల విద్యుత్ అధికారి గురుమూర్తిని కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తులూరు అశోక్ కుమార్,పార్టీ రూరల్ మండల అధ్యక్షులు ఎర్రిస్వామి రెడ్డి, రూరల్ మండల అబ్జర్వర్ డీష్. సురేష్,మండల సమన్వయకర్త ఓబన్న,నింబగల్లు ఎంపీటీసీ ఈశ్వర్,ప్యాపిలి.బీమా తదితరులు కలిసీ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉరవకొండ మండలానికి సంబంధించిన రైతులు మరియు ప్రజలకు విద్యుత్ సప్లై సరిగ్గా లేక రాత్రి సమయంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఈ సంవత్సరం వర్షాలు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.అరకోరగా హంద్రీనీవా,హెచ్.ఎల్.సి నీళ్లు పోతున్నాయి.నీళ్లు వాడుకోవడానికి రైతులకు కరెంటు సరిగ్గా ఇవ్వడం లేదని,బోర్లు,బావులు కింద ఉన్న రైతులకు కరెంట్ సక్రమంగా రాకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు.అదేవిధంగా కరెంటు లో వోల్టేజ్ వల్ల మోటర్లు కాలిపోతున్నాయని, తర్వాత విద్యుత్తు రాత్రి పూట కరెంటు తీయడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా త్రీ ఫేస్ కరెంటు రాత్రి పూట ఇవ్వడం వల్ల రైతులు పాము కాటుకు మరియు విద్యుత్తు షాక్ కు గురవుతున్నారు దీన్నీ దృష్టిలో ఉంచుకొని కరెంటు పగటిపూట త్రీ ఫేస్ కరెంటు ఇవ్వవలసిందిగా రైతులు కోరుతున్నారు.రైతులు,ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఆదుకోవాలని ఉరవకొండ ప్రజలు రైతులు ఉరవకొండ విద్యుత్తు అధికారులకు విన్నవించుకున్నారు.

## స్థానిక ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్...



**అంకుశం న్యూస్,అనంతపురం, సెప్టెంబర్:11** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జులు, పార్టీ నాయకులతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ దేవేంద్రప్ప పాల్గొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యక్రమాలు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. ప్రతి క్లస్టర్, యూనిట్ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నాయకులకు సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలతో నిరంతరం మమేకమై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

## గల్వాన్ తర్వాత మారుతున్న సీన్..

ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీకి ముందు బీజింగ్ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, చైనా మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చైనా స్పష్టం చేసింది. ఇరు దేశాలు మంచి పొరుగుదేశాలుగా, స్నేహపూర్వకంగా కలిసి పనిచేయాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. భారత్‌లో జరుగుతున్న బ్రిక్స్ సదస్సు సందర్భంగా మోదీ, జిన్‌పింగ్ సమావేశం కానున్నారు. 2019 తర్వాత జిన్‌పింగ్ భారత్‌కు రావడం ఇదే తొలిసారి. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో

# అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యం

### ఎమ్మెల్యే వెంకటేశ్వర ప్రసాద్...




**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్ : 11** తెలుగుదేశం పార్టీ చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు తీసుకెళ్లాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ టిడిపి నాయకులకు సూచించారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే అంశంపై పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ దేవేంద్రప్ప తో పాటు క్లస్టర్, డివిజన్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జిలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 16వ తేదీ వరకు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఉన్న నాయకులు ఎలా వ్యవహారించాలన్న దానిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు అబ్జర్వర్ దేవేంద్రప్ప సూచనలు చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల గురించి కూడా ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రం ఎంతో ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ కూడా మరో మూడు లక్షల పింఛన్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. ఇందుకోసం ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు 16వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రతి నాయకుడు ప్రజలకు వివరించి. అర్హులైన వారిని దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఇందులో ఎక్కడా పార్టీలు చూడవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. గతంలో పార్టీలు చూసి పింఛన్లు ఇచ్చారని.. అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదన్నారు. మన పార్టీ అయినా కాకపోయినా ఎవరైనా సరే అర్హత ఉంటే పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. మనం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టిన ముందు వరుసలో ఉన్నామన్నారు. గతంలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేశామన్నారు. అలాగే ఇంటింటికి కుటుంబ ప్రభుత్వం కార్యక్రమం లో ఇప్పటికే రాష్ట్రంలో ఐదవ స్థానంలో ఉన్నామని. అనంతపురం జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నట్లు చెప్పారు. దాదాపు 95% పూర్తి చేశామని.మిగిలిన ఐదు శాతాన్ని కూడా త్వరలోనే పూర్తి చేయాలన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 10వ తేదీన ఇదే అనంతపురం వేదికగా సూపర్ సిక్స్- సూపర్ హిట్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో విజయవంతం చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు 120 మంది ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టిన అది విజయవంతంగా పూర్తి చేస్తున్నామంటే. పూర్తిగా మీ సహకారం వల్లేనన్నారు. అయితే ఇప్పుడు మనం పింఛన్లకు దరఖాస్తు చేయించుకునే కార్యక్రమాన్ని కూడా వేగవంతం చేయాలని సూచించారు. స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ప్రతి నాయకుడు, కార్యకర్త మరో రెండు నెలలపాటు దీనిపైన సీరియస్ గా పని చేయాలన్నారు. పూర్తి స్థాయిలో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లు 62 స్థానాలకు పెరిగే పెరుగుతాయని.ఇక్కడ టికెట్లు ఆశిస్తున్నవారు అలాగే పార్టీలో కీలకంగా ఉన్న వారంతా అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. పార్టీలో ఏదైనా సమస్య ఉంటే మీరు నాతో గొడవపడి సాధించుకోవచ్చున్నారు. కానీ పార్టీలో ఉంటూ కోవర్టులుగా వ్యవహరించి అవతల వారికి మేలు చేసే చీకటి రాజకీయాలు చేస్తే. మాత్రం ఖచ్చితంగా చర్యలు తప్పన్నారు.ఇలాంటి విషయాల్లో మంత్రి నారా లోకేష్ చాలా సీరియస్ గా ఉంటారని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అనుమానాలు ఉన్నా.. కోఆర్డినేటర్ గా నియమితులైన బుగ్గయ్య చౌదరి వద్దకు వచ్చి పరిష్కరించుకోవచ్చని సూచించారు. పార్టీలో కష్టపడ్డ వారికి కచ్చితంగా పదవులు ఉంటాయని. ఎవరైనా సరే పార్టీకి విధేయులుగా పని చేయాలన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన నన్ని ఎంపీటీసీగా చేసిన లేదా ఎమ్మెల్యేగా చేసిన అది పార్టీకి విధేయుడుగా ఉండటం వల్లనేనని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మరోవైపు అబ్జర్వర్ దేవేంద్రప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే కన్నతల్లి లాంటిదని.తల్లిని నమ్ముకున్న వారు ఎవరు నష్టపోరని ఆయన స్పష్టం చేశారు. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి తాను వచ్చానని గతంలో ఎన్నో స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయం సాధించానన్నారు. అందుకే తనను గుర్తింపునించి ఒక కార్పొరేషన్ కి చైర్మన్ గా చేశారని అన్నారు. పార్టీ ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందని. ఇవన్నీ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తోందని. ఆయన కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్నారని దేవేంద్రప్ప పేర్కొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

### సైబర్ సురక్ష వాహనం ద్వారా ఉపాధి హామీ కూలీలలో అవగాహన.....




**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్:11** జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజల భద్రతే లక్ష్యంగా బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు, నీలారెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులకు విశేష స్పందన లభించింది. బుక్కరాయసముద్రం ఎస్సై వై. ఆంజనేయులు నాయకత్వంలో 'ఈగల్' బృందం, గ్రామ మహిళా పోలీసులు ( జి ఎం ఎస్ కె) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'సైబర్ సురక్ష వాహనం' ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ మోసాలు, ఆన్‌లైన్ నేరాలపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధి హామీ ( ఎంజిఎన్ఆర్ఈజీఏ) కూలీలతో సమావేశమై పలు సామాజిక అంశాలు, చట్టాలపై వివరించారు. ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ... ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎలాంటి సైబర్ ఆర్థిక నేరానికి గురైనా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేసి నగదును కాపాడుకోవాలని సూచించారు.మహిళలు, యువతుల రక్షణకు 'శక్తి యాప్' ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈగల్ టీమ్ -- 1972 గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు లేదా రవాణాపై సమాచారం ఉంటే 'ఈగల్' ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్ 1972కు కాల్ చేసి పోలీసులకు సహకరించాలని కోరారు. సామాజిక రుగ్మతలపై అప్రమత్తత బాల్య వివాహాలు చేయడం నేరం.అదేవిధంగా మైనర్ల ప్రేమ వ్యవహారాలు/ పారిపోవడం, గొలుసు దొంగతనాలు వంటి నేరాల పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని ఎస్సై ఆంజనేయులు సూచించారు.

ప్రజల భద్రత కోసం పోలీసుల సూచనలు పాటిస్తూ, సైబర్ నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సైబర్ సురక్ష వాహన సిబ్బంది, ఈగల్ టీం, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి జిల్లా ఎస్పీ పి.జగదీష్.....



**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్:11** వినాయక చవితి వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, పోలీసు ఉన్నతాధికారుల మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీసులు సూచించారు.ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా డీఎస్పీల పర్యవేక్షణలో సీఐలు, ఎస్సైలు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలతో బుధవారం ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహకులు పాటించాల్సిన పలు భద్రతా నియమాలను అధికారులు స్పష్టం చేశారు. ముందస్తు అనుమతులు మంటపాల ఏర్పాటుకు ఆన్‌లైన్/పోలీస్ శాఖ ద్వారా ముందస్తుగా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. విద్యుత్, అగ్నిమాపక జాగ్రత్తలు: నాణ్యమైన విద్యుత్ వైరింగ్ ఉపయోగించాలని, ప్రమాదాల నివారణకు మండపాల వద్ద నీరు, ఇసుక బకెట్లు, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలి.డీజేలపై నిషేధం: ఉత్సవాల్లో డీజేల వినియోగానికి ఎలాంటి అనుమతి లేదు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పరిమితికి లోబడి మాత్రమే సౌండ్ సిస్టమ్స్ వాడుకోవాలి. వాలంటీర్ల నిఘా : ప్రతి మంటపం వద్ద నిర్వాహకులు, శిక్షణ పొందిన వాలంటీర్లు నిరంతరం అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలు పర్యవేక్షించాలి. మంటపాల వద్ద, నిమజ్జన ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నామని అధికారులు హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నవరాత్రి ఉత్సవాలను, ఊరేగింపులను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకొని పోలీసు వ్యవస్థకు సహకరించాలని,సమావేశాల్లో ఆయా ప్రాంతాల సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక ఉత్సవ కమిటీ ప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇస్కాన్‌కు,5 లక్షలు.. సాయి బాబా గుడికి రూ.1 లక్ష.. జొన్నలగడ్డ దంపతుల విరాళం



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 11** శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబ శివారెడ్డి దంపతులు భక్తి, దాతృత్వాన్ని చాటుకున్నారు. అనంతపురం రూరల్ పరిధిలోని సోములదొడ్డి వద్ద ఉన్న ఇస్కాన్ ఆలయానికి గతేడాది రూ.1 లక్ష, ఈ ఏడాది రూ.4 లక్షలు, అనంతపురం రెండో రోడ్డులోని సాయిబాబా ఆలయానికి రూ.1 లక్ష చొప్పున విరాళంగా అందించారు. మొత్తంగా రూ.6 లక్షల విరాళాన్ని అందజేశారు. ఇస్కాన్ ఆలయంలో శ్రీకృష్ణుడు, రాధారాణి దివ్య మూర్తులను దర్శించుకుని జొన్నలగడ్డ పద్మావతి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సాయి బాబా ఆలయానికి వెళ్లి సాయి బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరించడం సంతోషంగా ఉందని జొన్నలగడ్డ దంపతులు తెలిపారు. భక్తి, సేవా కార్యక్రమాల్లో తమ వంతు భాగస్వామ్యం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబ శివారెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటులో నిబంధనలు పాటించాలి.

తాహసిల్దార్ శ్రీధర్ మూర్తి సీఐ సుబ్బరాయుడు. ఎంపీడీవో సల్మాన్ రాజు



**బుక్కరాయ సముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 11** వినాయక చవితి పండుగ సందర్భంగా నిర్వాహకులు నిబంధనలు పాటించాలని తాహసిల్దార్, సీఐ, ఎంపీడీవో స్పష్టం చేశారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సదాశివ విద్యుత్ శాఖ అధికారి ప్రతాప్ బుక్కరాయసంద్రం పంచాయతీ కార్యదర్శి పెద్ద శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ స్థానాల ఓటర్ల జాబితా విడుదల



**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 11** మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ) 2వ సాధారణ ఎన్నికలకు సంబంధించి రాప్తాడు మండల పరిధిలోని 11 ఎంపీటీసీ స్థానాల ఓటర్ల జాబితాను స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో అధికారికంగా ప్రచురించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బి. విజయలక్ష్మి మాట్లాడుతూ, మండలంలోని 11 స్థానాల అర్హులైన ఓటర్ల వివరాలతో ఈ జాబితాను రూపొందించామని, ప్రజల పరిశీలనార్థం కార్యాలయ నోటీస్ బోర్డులో ప్రదర్శించినట్లు తెలిపారు. ఓటర్లు అందరూ తమ వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓలు అశోక్, అచ్యుతానంద బాబు, ఏఓ భానురేఖ, సీనియర్ అసిస్టెంట్ హరిప్రియ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సునీత నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమం...

ప్రజల సమస్యలపై జవాబుదారీగా ఉన్నాం ఎమ్మెల్యే సునీత...






**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్ : 11** ఎల్-నినో ప్రభావం తీవ్రంగా ఉందని.. రైతులంతా నీటిని పొదుపుగా వాడుకోవాలని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 37మందికి రూ.20.39లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలు, మండలాల నాయకులు, లబ్ధిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరు అనారోగ్య సమస్యలతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందినా వారిని ఆదుకునే విధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేస్తున్నట్టు చెప్పారు. ఎవరికి ఎలాంటి కష్టం ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 1472మందికి 11 కోట్ల 21 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేశామని.. ఎల్ఓసీ కింద 45 లక్షలు ఇచ్చామన్నారు. ప్రమాద బీమా కింద 16 మందికి 77 లక్షలు మంజూరైందన్నారు. ఇలా మొత్తం 12 కోట్ల 43 లక్షలు ఇచ్చినట్టు చెప్పారు. నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చెప్పారు. మనం చేస్తున్న ఈ సాయాన్ని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత నాయకులపై ఉందని ఎమ్మెల్యే సునీత సూచించారు...

## టీడీపీ కార్యాలయంలో 58వ ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ...



**అంకుశం న్యూస్, అనంతపురం,సెప్టెంబర్:11** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపించడమే లక్ష్యంగా అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో 58వ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని పరిశీలించి, ప్రాధాన్యతల వారీగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులకు అర్జీలను పంపించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశించారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామి నిత్యం అన్నప్రసాదాల నైవేద్యం





**ప్రతి రోజూ నైవేద్యం, రాజభోగం, శయన భోగాలు**

**నిత్యం శ్రీవారికి 45 ప్రసాదముల నివేదన**

**20రకాల అన్న ప్రసాద నైవేద్యములు 25రకాల పణ్యారములు**

**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 11** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి ప్రతిరోజూ వివిధ రకాల అన్నప్రసాదాలు, పిండి వంటలు, ఇతర రుచికరమైన పదార్థాలను శాస్త్రోక్తంగా నైవేద్యంగా సమర్పిస్తారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో జరిగే నైవేద్య కైంకర్యాల్లో ఆయా సమయాలకు అనుగుణంగా ప్రత్యేకమైన ప్రసాదాలను స్వామివారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది.

**ప్రసాదాల వెనుక వైఖానస ఆగమ సంప్రదాయాలు**

తిరుమల శ్రీవారి ఆలయంలో నైవేద్యాలకు ప్రత్యేకమైన వైఖానస ఆగమ సంప్రదాయాలు ఉన్నాయి. ఆలయ పోటులో నైవేద్య పదార్థాలను అత్యంత పవిత్రతతో, సాంప్రదాయ పద్ధతులకు అనుగుణంగా సిద్ధం చేస్తారు. నైవేద్య తయారీలో ఉపయోగించే పదార్థాలు, పాత్రలు, తయారీ విధానాలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. శ్రీవారి నైవేద్యంలో ఎండుమిర్చి, పచ్చిమిర్చిని ఉపయోగించకుండా నల్లమిరియాలను వినియోగించడం ప్రాచీన సంప్రదాయంగా కొనసాగుతోంది. వైఖానస పరిభాషలో భక్తులు పులిహోరగా పిలుచుకునే ప్రసాదాన్ని 'తింత్రిణీరసాన్నం', నెయ్యి పొంగలిని 'ముద్గాన్నం', బెల్లం అన్నాన్ని 'గుడాన్నం', మిరియాల అన్నాన్ని 'మరీచ్యాన్నం', వడను 'మాషాపూపం', దోశను 'చక్రప్పం' అని పిలుస్తారు. ఈ సాంప్రదాయ పేర్లు, తయారీ విధానాలు శ్రీవారి నైవేద్యాల వెనుక ఉన్న ప్రాచీన ఆగమ సంప్రదాయాల ప్రత్యేకతను తెలియజేస్తాయి.

**నిత్యం 45 ప్రసాదాల నివేదన :**

నైవేద్య ప్రియుడైన శ్రీవారికి అనునిత్యం 45 రకాల ప్రసాదాలను నివేదిస్తారు. వీటిలో 20రకాల అన్న ప్రసాద నైవేద్యములు కాగా మిగిలినవి పణ్యారములు కావడం విశేషం.

**మొదటి గంట అనంతరం ఉదయం నైవేద్యం**

ఆలయంలో మొదటి గంట అనంతరం స్వామివారికి ఉదయం నైవేద్యాన్ని సమర్పిస్తారు. ఈ సమయంలో మాత్రాన్నం, ముద్గాన్నం (నెయ్యి పొంగలి), తింత్రిణీరసాన్నం (పులిహోర), దధ్యోదనం (పెరుగన్నం), గుడాన్నం (బెల్లం అన్నం/చక్ర పొంగలి), శాకాన్నం (కదంబం అన్నం), శర్కరాన్నం (రవ్వకేసరి) వంటి ప్రసాదాలను సమర్పిస్తారు.

వీటితో పాటు ప్రతిరోజూ నాలుగు రకాల పణ్యారములు లేదా పిండి వంటలను కూడా నైవేద్యంగా సమర్పిస్తారు. వీటిలో లడుకం (లడ్డు), మాషాప్పం (వడ), గుడప్పం (అప్పం), చక్రప్పం (దోశ) ఉన్నాయి.

**రెండో గంట అనంతరం రాజభోగం**

రెండో గంట అనంతరం స్వామివారికి మధ్యాహ్న నైవేద్యం లేదా రాజభోగాన్ని సమర్పిస్తారు. ఈ సమయంలో శుద్ధాన్నం (తెల్ల అన్నం), పులిహోర, గుడాన్నం, దధ్యోదనం, శీరా లేదా శక్కరభాత్ వంటి ప్రసాదాలను నైవేద్యంగా సమర్పిస్తారు.

**మూడో గంట అనంతరం శయనభోగం**

మూడో గంట అనంతరం రాత్రి నైవేద్యంగా శయనభోగాన్ని నిర్వహిస్తారు. ఈ సమయంలో మరీచ్యాన్నం (మిరియాల అన్నం), చక్రప్పం (దోశ), లడుకం (లడ్డు), మాషాప్పం (వడ), శర్కరాన్నం తదితర ప్రసాదాలను స్వామివారికి సమర్పిస్తారు.

**సాయంకాల ఆరాధనలో ప్రత్యేక కైంకర్యాలు**

సాయంకాల ఆరాధన సమయంలో గర్భాలయాన్ని మరోసారి శుభ్రపరిచి, శ్రీవారిని తాజా పుష్పాలతో అలంకరిస్తారు. సాయంకాల కైంకర్యాల అనంతరం నిర్వహించే శయన భోగంలో భాగంగా అర్ధరాత్రి సమయంలో స్వామివారికి 'తిరువీసం' అనే ప్రత్యేక నైవేద్యాన్ని సమర్పిస్తారు. ప్రతిరోజూ వివిధ సమయాల్లో నిర్వహించే ఈ నైవేద్య కైంకర్యాలు తిరుమల శ్రీవారి ఆలయ ప్రాచీన వైదిక, ఆగమ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి.

# టవర్‌స్టేషన్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్సీ శివరామిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

**మృతుల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పడంతోపాటు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్సీ శివరాం రెడ్డి**





**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 11 :** ఉరవకొండ సమీపంలోని టవర్‌స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వజ్రకరూరు మండలానికి చెందిన మహమ్మద్ రఫీ,బాషా,జైనుల్లా మృతి చెందడం పట్ల ఎమ్మెల్సీ శివరామిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు.ఈ విషాదకర ఘటనతో మృతుల కుటుంబాల్లో నెలకొన్న తీరని విషాదాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ఉరవకొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతుల భౌతికకాయాలను సందర్శించి నివాళులర్పించారు.అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధను స్వయంగా తెలుసుకుని ధైర్యం చెప్పారు.ఆప్తులను కోల్పోయిన కుటుంబ సభ్యుల కన్నీటి పరిస్థితిని చూసి ఎమ్మెల్సీ శివరామిరెడ్డి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, తాము వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ఆకాంక్షించారు.అనంతరం మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కష్ట సమయంలో కుటుంబాలకు అండగా నిలుస్తామని, భవిష్యత్తులోనూ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం బాధాకరం

**రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..**



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 11 :** ఉరవకొండ శివారులోని గుంతకల్లు ప్రధాన రహదారిలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వజ్రకరూరుకు చెందిన ముగ్గురు మృతి చెందడం అత్యంత బాధాకరమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విచారం వ్యక్తం చేశారు.ఉరవకొండ పట్టణం నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని వజ్రకరూరుకు చెందిన జైనుల్లా, మహబూబ్ బాషా,మహమ్మద్ రఫీ దుర్మరణం చెందగా,రోడ్డు ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. మృతిచెందిన వారి కుటుంబాలకు మంత్రి సంతాపం వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.రోడ్డు ప్రమాద ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని పోలీసులను మంత్రి ఆదేశించారు.

## పర్యావరణ పరిరక్షణ గణపతిని తయారు చేసిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు




**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 11** వినాయక చవితి పండుగ తెలుగువారి ప్రధమ పండుగ ఈ పండుగ సందర్బంగా మట్టి గణపతి ని తయారు చేసి ఆదర్శం గా నిలిచారు ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని లు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి సహకారం తో ఈ పర్యావరణ పరిరక్షణ గణపతి ని తయారు చేయడం జరిగిందన్నారు. మట్టి గణపతి ప్రకృతి గణపతి ఆశీర్వాదములతో అందరూ బాగుండాలని ముందుగా వీరు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ విద్యార్థిని ల తో బాటు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినిల ప్రతిభ ను ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి అభినందించారు

## సెప్టెంబరు 12న ధర్మవరంలో సత్యసాయి జిల్లా బహుజన ఉద్యోగుల న్యాయభేరి!



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 11** రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ గారు పిలుపు. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే గారు మరియు మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించి ధర్మవరంలో జరిగే బహుజన ఉద్యోగస్తుల న్యాయభేరి పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నారాయణ నాయక్ గారు మాట్లాడుతూ..... బీసీ ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లను అమలు చేయాలి. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్లను పెంచాలి. అత్యున్నత న్యాయస్థానాలలో రిజర్వేషన్లను అమలు చేయాలి. ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ ( టెట్) నుండి పూర్తిగా నిర్ణయింపు ఇవ్వాలి. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు రెగ్యులరైజ్ చేసి, ఆ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలి. ఉద్యోగస్తులకు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి. బీసీలకు చట్టసభల్లో 44% రిజర్వేషన్లను అమలు చేయాలి. పిఆర్సి కమిటీని నియమించి వెంటనే ప్రకటించాలి.బహుజన వర్గాలకు సామాజిక న్యాయం జరిగే వరకు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఆర్ ఈ ఎఫ్ ) రాష్ట్ర కోకన్వీనర్ మావిటి శ్రీరాములు విశ్వవిద్యాలయాల రాష్ట్ర కన్వీనర్ సి చింతన్న, ఆర్ ఇ ఎఫ్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు కోట్ల నారాయణస్వామి ఆర్ పి ఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు చెరుకూరి శ్రీహరి బాలాజీ నాయక్ బండారు మల్లికార్జున ఎం నరేష్ ఎస్ శ్రీనివాస్ నాయక్ చీమల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయులను కోల్పోయిన వేదనకు... నష్టపరిహారమే ఆర్థిక ప్రాణవాయువు

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జడ్జి ఎన్.రాజశేఖర్**

**ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులతో జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక సమావేశం**




**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 11** అనంతపురం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలలోఇటీవల మరణించినవాహన ప్రమాదాల్లో బాధితులకు త్వరితగతిన ఇన్సూరెన్స్ నష్టపరిహారం అందడమే వారికి జరిగే సరైన న్యాయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (ఖూూూ) కార్యదర్శి, జడ్జి శ్రీ ఎన్. రాజశేఖర్ పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న ప్రమాదాల్లో బాధితులకు పరిహారం అందడంలో తీవ్ర ఆలస్యం జరుగుతోందని, కుటుంబంలో విలువైన వ్యక్తులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నవారికి తక్షణ ఆర్థిక ఊరట ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇన్సూరెన్స్ కంపెనీల అధికారులు, ఏజెంట్లు మానవీయ కోణంలో స్పందించి పరిహారం త్వరగా అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ లి ఆదేశాల మేరకు, అనంతపురం అర్బన్ డిఎస్పీ ఎం.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వివిధ ఇన్సూరెన్స్ కంపెనీల అధికారులు, ఏజెంట్లతో స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు ఇన్సూరెన్స్ పరిహారం అందేలా పోలీస్ శాఖ తరపున ఒక వినూత్న ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు. బాధితులకు పోలీస్ శాఖ నేరుగా అందుబాటులో ఉంటూ అండగా నిలిచే తొలి ప్రయత్నం ఇదని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇన్సూరెన్స్ క్లెయిమ్ ప్రక్రియ వేగవంతం అయ్యేలా పోలీస్ డాక్యుమెంటేషన్‌తో సహా అన్ని రకాల తగు చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ వలి బాషా, ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీపై వైసీపీ దుష్ప్రచారం మానుకోవాలి --

**ఎంపీ కేశినేని శివనాథ్**

**డీఎస్సీ ని పూర్తి పారదర్శకంగా నిర్వహించాశీ**



**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 11** రాష్ట్ర చరిత్రలోగతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసునేని శివనాథ్ మాట్లాడుతూఇటీవల)డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ లోని తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు . స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న వారు ఆధారాలు చూపాలని సవాల్ చేశారు.డీఎస్సీని పూర్తి పారదర్శకంగా నిర్వహించి సుమారు 16 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని, వారు ఇప్పటికే విధుల్లో ఉన్నారని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. తొమ్మిది నెలల తర్వాత ఇప్పుడు డీఎస్సీపై వైసీపీ నేతలు చేస్తున్న రాద్ధాంతం వారి రాజకీయ ఉద్దేశాలను స్పష్టం చేస్తోందన్నారు.రామకృష్ణ విషయంలో వైసీపీ అనుకూల మీడియాలో తప్పుడు కథనాలు ప్రచురించారని, ఆయన ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న విషయం ఇందుకు సజీవ సాక్ష్యమని ఎంపీ తెలిపారు. వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని సూచించారు.. ఏపీపీఎస్సీలో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై విచారణ కొనసాగుతోందని, గ్రూప్-1 అంశంపై కోర్టు ఆదేశాల మేరకు విచారణ జరుగుతోందని ఎంపీ చిన్ని తెలిపారు. త్వరలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే వైసీపీ నేతలు డీఎస్సీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు బహిరంగ చర్చకు సిద్ధమని ఇప్పటికే సవాల్ చేశారని, దమ్ముంటే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ సవాల్‌ను స్వీకరించి అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ఎంపీ చిన్ని అన్నారు.ప్రజలకు ఉద్యోగాలు, కుటుంబాల్లో ఆనందం కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మబోరని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఎంపీ చిన్ని పేర్కొన్నారు.

## అనంతలో ఈనెల 12వ తేదీన) జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

**జాతీయ లోక్ అదాలత్ ను ఉపయోగించుకోవాలి**

**జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జి జస్టిస్ ఈ.భీమారావు**

**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 11 :** ఈనెల 12వ తేదీన రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని అనంతపురం జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జి జస్టిస్ ఈ.భీమారావు తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ను ఉపయోగించుకోవాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ జిల్లాలోని అన్ని స్టేషన్ల పరిధిలోగల రాజీ పడదగ్గ కేసులను నిర్ధారించి వాటి వాటి పరిష్కారానికై శాయిశక్తులా కృషి చేయాలని మరియు మన అనంతపురం జిల్లాలో సంఖ్యాపరంగా ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేటట్టు కృషి చేయాలని జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జి జస్టిస్ ఈ.భీమారావు తెలిపారు.

## తెలుగుదేశం వార్డు క్లస్టర్ సమావేశం



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 11** ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్న గారి ఆదేశాల మేరకు, క్లస్టర్-9 లో కొత్తగా పెరిగిన వార్డు గురించి చర్చించుకోవడం జరిగింది కొత్త వార్డ్ లకు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించడం జరిగింది, ఈ కార్యక్రమంలో,క్లస్టర్ ఇంచార్జ్ నాగూర్ హుస్సేన్,కో క్లస్టర్ తలారి చంద్రమోహన్ బాబు,బీరే గోపాలకృష్ణ,చింతపులుసు పెద్దన్న, వార్డు ఇన్చార్జిలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు